



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గురువారం 27 నవంబర్ 2025 పేజీలు 06

ఆదిలాబాద్
మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్


సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణకు

## పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలి




- వార్డు సభ్యుల ఎన్నికలను 3 విడతలుగా చేపట్టడం జరుగుతుంది
- మొదటి విడత ఎన్నికల నామినేషన్లు ఈనెల 27 నుండి ఫారం 1 నోటీసు జారీ
- ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు పరచాలి
- ఎన్నికలను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలి
- రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. బుధవారం హైదరాబాద్ లోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం నుండి అడిషనల్ కమిషనర్ మంద మకరందు, పంచాయితీ రాజ్ కమిషనర్ సృజన, అదనపు డిజిపిలు మహేష్ భగవత్, డి ఎస్ చౌహన్‌లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, ఎస్.పి.లు,అదనపు కలెక్టర్లు,అదనపు ఎస్. పి.లతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో తీసుకోవలసిన చర్యలు,ఏర్పాట్లపై సమీక్షా



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను 3 విడతలుగా చేపట్టడం జరుగుతుందని,మొదటి విడత ఎన్నికల నామినేషన్లు ఈనెల 27 నుండి ఫారం 1 నోటీసు జారీ చేసి ఉదయం పదిన్నర గంటలకు నామ పత్రాలను స్వీకరించాలని తెలిపారు. నామినేషన్ ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేయాలని, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ టీం, ఫ్లయింగ్ సర్వేయలెన్స్ టీం లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు పరచాలని, ఎం సి ఎం సి కమిటీ మీడియా సెంటర్, కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికలను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ( మిగితా....2లో )

అభివృద్ధి చెందాలంటే

## నూతనంగా ఆలోచించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

2లో



భారత పౌరుల ప్రశాంత జీవనానికి

## మార్గదర్శకం "రాజ్యాంగం"

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

3లో



2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలను

## పకడ్బందీగా నిర్వహించాలి

- విడతల వివరాలు పోలింగ్ కేంద్రాలు, జియో లోకేషన్, టి ఈ పోల్ పోర్టల్‌లో నమోదు చేయాలి
- పోర్టల్‌లో గ్రీవెన్స్ ఫ్లాట్ ఫామ్ పై ప్రజలకు అవగాహన కల్పించాలి
- ఉల్లంఘనకు గురైనట్లయితే ఫిర్యాదులను స్వీకరించి త్వరగా పరిష్కరించాలి
- రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలను రాష్ట్రంలో పకడ్బందీగా నిర్వహించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి అదనపు డిజి పి మహేష్ భగవత్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు -కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. రిజర్వేషన్లు, విడతల వివరాలు పోలింగ్ కేంద్రాలు, జియో లోకేషన్, టి ఈ పోల్ పోర్టల్ లో నమోదు చేయాలని, పోర్టల్‌లో గ్రీవెన్స్ ఫ్లాట్ ఫామ్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. దరఖాస్తులు, ఫిర్యాదుల పరిష్కారానికి నోడల్ అధికారిని నియమించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ ద్వారా తెలుపబడిన ఫిర్యాదులను 3 రోజులలోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు జరిగేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఉల్లంఘనకు గురైనట్లయితే ఫిర్యాదులను స్వీకరించి త్వరగా పరిష్కరించాలని తెలిపారు. (మిగితా...2లో )

భారత రాజ్యాంగం

## దేశానికి గర్వకారణం

- జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్



**మంచిర్యాల,నవంబర్ 26, సూర్య మేజర్ న్యూస్ :**
ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన మనదేశంలో భారత రాజ్యాంగం ప్రజల జీవనానికి మార్గదర్శకమని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం (సంవిధాన్ దివస్) పురస్కరించుకొని బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి, ఇతర శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరై రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు మాట్లాడుతూ రాజ్యాంగ విలువలు అయిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని కాపాడుకుంటూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రజలలో రాజ్యాంగంపై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం అందరిచే రాజ్యాంగం ముందు మాట ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లపై ఉక్కు పాదం

- అర్ధరాత్రి ఆకస్మికంగా రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్ల ను పరిశీలించిన జిల్లా ఎస్పీ
- ప్రవర్తన మార్చుకొని సత్ప్రవర్తనతో మెలగాలని సూచన
- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరిక
- పట్టణంలోని మహాలక్ష్మి వాడ, ఎస్సీ కాలనీ, శాంతినగర్ లలో ఉన్న రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లను ఆకస్మిక తనిఖీ
- అర్ధరాత్రి 11 నుండి 1 వరకు స్పెషల్ ఆపరేషన్
- ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**
జిల్లా ప్రజలకు ప్రశాంత వాతావరణం శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా రక్షించడం పోలీసుల బాధ్యతగా అర్ధరాత్రి



ఆకస్మికంగా రౌడీ షీటర్ల తనిఖీ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ చేపట్టడం జరిగింది.మంగళవారం అర్ధరాత్రి 11 గంటల నుండి 1 గంటల వరకు ఆదిలాబాద్ పట్టణంలోని ప్రధాన కోడళ్లను మరియు పూరవీధులను సందర్శిస్తూ, ప్రజలకు సమస్యలు తెచ్చే రౌడీషీటర్ల, సస్పెక్ట్ షీటర్ లను తనిఖీ చేయడం జరిగింది. ( మిగితా..2లో )

సూర్య
www.suryaa.com
గురువారం 27 నవంబర్ 2025



## భారత పౌరుల ప్రశాంత జీవనానికి మార్గదర్శకం "రాజ్యాంగం"

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ,నవంబర్ 26, సూర్య మేజర్ న్యూస్ :**

భారతదేశ పౌరులు తమ హక్కులతో ప్రశాంతంగా జీవించడానికి భారత రాజ్యాంగం మార్గదర్శకమని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా



కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వరరావు, జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ భారత రాజ్యాంగ విలువలు, ప్రాథమిక హక్కులు, పౌర హక్కులు, కర్తవ్యాలు, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి రాజ్యాంగ ఎంతో ఆవశ్యకమని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన మనదేశంలో వ్యవస్థను నిర్వహించడంలో మన దేశ రాజ్యాంగం అత్యంత కీలకమైనదని తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ, దేశ అభివృద్ధికి కట్టుబడి పని చేయాలని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, ప్రజాసేవలో నిబద్ధతతో ఉండాలని తెలిపారు.

అనంతరం అందరిచే భారత రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు.

భారత ప్రజలమైన మేము, భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి,పౌరులందరికీ సాంఘిక,ఆర్థిక,రాజకీయ న్యాయాన్ని,ఆలోచన,భావప్రకటన,విశ్వాసం,ధర్మం, ఆరాధనల స్వాతంత్ర్యాన్ని ,అంతస్తుల్లోనూ, అవకాశాల్లోనూ, సమానత్వాన్ని చేకూర్చుడానికి వారందరిలో వ్యక్తిత్వ గౌరవాన్ని, జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి మన ఈ రాజ్యాంగ పరిషత్ లో 1949, నవంబర్ 26వ తేదీన ఎంపిక చేసుకొని, శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**





రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అదనపు ఎన్నికల అధికారి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, నోడల్ అధికారి శంకర్ లతో కలిసి రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు పంచాయతీ ఎన్నికల నిర్వహణ, నామినేషన్ ప్రక్రియపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల ప్రకటన విడుదల అయినందున తదనుగుణంగా ఎన్నికల నిర్వహణలో అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, నిర్ణీత గడువు దాటిన తర్వాత వచ్చే నామినేషన్లను తీసుకోకూడదని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితాలో పూర్తి వివరాలతో రూపొందించాలని, ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా నూతన బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలని తెలిపారు. ఎన్నికల గుర్తుల కేటాయింపులు జాగ్రత్త వహించాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అభ్యర్థులు సమర్పించే అఫిడవిట్ తయారీలో నాన్ జ్యుడిషియల్ స్టాంప్ పేపర్ 50 రూపాయల కంటే తక్కువగా ఉండకూడదని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు అవసరమైన సామాగ్రి జిల్లాలో అందుబాటులో ఉందని, అవసరం మేరకు వినియోగించుకోవాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నామినేషన్ల పరిశీలన, ఓట్ల లెక్కింపు అంశాలలో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి అనుమానాలు, అపోహలు ఉన్నా శిక్షణ సమయంలో నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శిశు మందిర్ విద్యార్థుల వ్యవసాయ క్షేత్ర పర్యటన

**భైంసా టౌన్,నవంబర్ 26,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ సుభద్ర నిలయం పాఠశాలలో విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా దేగాం గ్రామ పరిసరాలలోని పంటపొలాలు,పాడి పరిశ్రమ,చెరువులు,డ్రిప్పింగ్ నీటిపారుదల వ్యవస్థలు,ఆధునికవ్యవసాయవిధానములు తెలుసుకోవడం జరిగింది. చదువుకు సంబంధించిన అన్ని విషయాలు ప్రత్యక్షంగా చూసి నేర్చుకోవడం ఆనందంగా ఉందని విద్యార్థులు తెలియజేశారు. విద్యార్థులతో పాటు విషయ ఆచార్యులు సుధాకర్,రాష్ట్ర పాల్,పూజా మాతాజీ, విద్యార్థులు ఉన్నారు



# నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్ :**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ లతో కలిసి జూమ్ మీటింగ్ ద్వారా మొదటి విడత మండలాలు అయిన లింగాపూర్, సిర్పూర్-యు, జైనూర్, కెరమెరి, వాంకిడి మండలాల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, జిల్లాలోని తహసిల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఎస్. ఐ.లు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాల సభ్యులతో నామినేషన్ ప్రక్రియ, ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడతలో 5 మండలాలలో గల సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్ల స్వీకరణ కొరకు 27 కేంద్రాలను ఏర్పాటు చేయడం




జరిగిందని, ప్రతి నామినేషన్ స్వీకరణ కేంద్రానికి రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారి ఉంటారని తెలిపారు. ఈ నెల 27వ తేదీ ఉదయం 10:30 గంటలకు ముందే ఫారం 1 నోటీసు, ఫోటో ఓటర్ల జాబితా, స్థానాల వివరాలను నామినేషన్ల స్వీకరణ కేంద్రం వద్ద ప్రదర్శించాలని తెలిపారు. ఈ నెల 27 నుండి 29వ తేదీ వరకు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించాలని, ఈ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు ఉండకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. నామినేషన్ పరిశీలన, తుది అభ్యర్థుల జాబితా, గుర్తుల కేటాయింపు పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పోలీస్ అధికారులు సమన్వయంతో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. స్టాటిస్టిక్, ఫ్లయింగ్ సర్వేయలెన్స్ బృందాలు ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. 3 విడతల ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా, వివాదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేజ్ - 1 రిటర్నింగ్ అధికారులు, హాయ్ రిటర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సెక్షన్ ఆఫీస్ నూతన బిల్డింగ్ ప్రారంభం



**ఖానాపూర్ టౌన్ నంబర్ 26
సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ ఎలక్ట్రిసిటీ సెక్షన్ నూతన కార్యాలయ బిల్డింగును బుధవారం ఎలక్ట్రిసిటీ ఎస్పీ సాలియా నాయక్, డి ఈ నాగరాజులు ప్రారంభించినారు. ఈ కార్యక్రమానికి హాజరైన అధికారులకు, సబ్ డివిజన్ స్టాఫ్‌కు, సబ్ డివిజన్ కాంట్రాక్టర్లకు ఏఈ రాంసింగ్ ధన్యవాదములు తెలిపినారు.

## జిల్లా విద్యుత్ శాఖ ఎస్ ఈ గా బి. రాజన్న బాధ్యతల స్వీకరణ

**శ్రీరాంపూర్, నవంబర్ 26, సూర్య మేజర్ న్యూస్:**

జిల్లా విద్యుత్ శాఖ సూపరిండెంట్ ఎస్.ఈ.గా నియమితులైన బి రాజన్న బాధ్యతలు స్వీకరించారు. బెల్లంపల్లి డిఈ గా పనిచేస్తున్న ఆయనకు ఎస్ ఈ గా పదోన్నతి కల్పిస్తూ జిల్లా అధికారిగా బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ పని చేసిన ఎస్ ఈ ఉత్తమ్ జాడేను ఎన్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయానికి బదిలీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్ ఈ ని, డిఈ, ఏ డి ఈ లు, ఏ ఈ లు, సబ్ ఇంజనీర్లు శాల్వాతో సత్కరించినారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.



# గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

**- నోడల్ అధికారులు, ఆర్వో, ఏఆర్వోలుకు కలెక్టర్ ఆదేశాలు**

**నిర్మల్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్.**

గ్రామ పంచాయతీ ఎన్నికలను పూర్తిస్థాయిలో పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ తదితర అంశాలపై ఎన్నికల నోడల్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీ డివో లు, ఆర్వోలు, ఏఆర్వోలు, ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాలకు నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో ఎక్కడా లోపాలకు తావు లేకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. నామినేషన్




ప్రక్రియను సజావుగా నిర్వహించడంతో పాటు అభ్యర్థుల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను కఠినంగా అమలు చేయాలని, ఎటువంటి అక్రమ కార్యకలాపాలు చోటుచేసుకోకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాలు నిరంతర పర్యవేక్షణ చేపట్టి ఎన్నికల సమయంలో నగదు, మద్యం, వంటి అవాంఛనీయ చర్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి తగిన భద్రత ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఎన్నికల అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది, ఆర్వోలు, ఏఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి రద్దు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,నవంబర్ 26, సూర్య మేజర్ న్యూస్ :**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 దృష్ట్యా ప్రతి సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల



అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి నిర్వహించు వివరాలను పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుందని, ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## సర్పంచ్ ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి : ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**జన్నారం, నవంబర్ 26, సూర్య మేజర్ న్యూస్ :**

స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లాగా పని చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. బుధవారం జన్నారం మండల కేంద్రంలోని ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో బొజ్జు పటేల్ పాల్గొని మాట్లాడుతూ ఈ ఎన్నికలకు ముందే ఇతర పార్టీల వారు ఎవరైనా కాంగ్రెస్ పార్టీలో చేరాలనుకునే వారిని తన దృష్టికి తీసుకువచ్చి



చేర్చుకోవాలని, గెలిచిన తర్వాత వస్తానంటే ఎట్టి పరిస్థితుల్లో వారిని చేర్చుకోబోమని, ఓడిన వ్యక్తితోనే కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు వాడుకుంటామన్నారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ప్రతి ఒక్క వ్యక్తి గెలుస్తామనే ధీమాతోనే ఎన్నికల్లో నిలబడతారనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని, కొన్ని కొన్ని కారణాలతో ఓటమి చెందుతారని దానికి ఎవరూ బాధపడవలసిన అవసరం లేదన్నారు. మండలంలోని 29 గ్రామపంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్ అభ్యర్థులే గెలవడానికి కృషి చేయాలన్నారు. ఆయా గ్రామాల్లో గల నాయకులు కార్యకర్తలు ఒక ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారంలో నిమగ్నం కావాలన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, పొనకల్ సింగిల్ విండో చైర్మన్ అల్లం రవి, జిల్లా మండల కాంగ్రెస్ నాయకులు ఎనుగు సుభాష్ రెడ్డి, సయ్యద్ ఇసాక్, మచ్చ శంకరయ్య ముత్యం సతీష్, ముత్యం రాజన్న, దుమల్ల రమేష్, మామిడిపల్లి ఇందయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం

**కాసిపేట, నవంబర్ 26, సూర్య మేజర్ న్యూస్ :**

కాసిపేట మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్,ఎంపీఓ షేక్ సఫ్దర్ అలీ, సీనియర్ అసిస్టెంట్ ఆకుల లక్ష్మీనారాయణ,ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ప్రధాన్ సమాజ్ మండల కమిటీ ఎన్నిక

**సిరికొండ నవంబర్ 26, సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండల కేంద్రంలో బుధవారం మండల ప్రధాన్ సమాజ్ సంఘం ఆధ్వర్యంలో నాయకులు సమావేశం నిర్వహించారు. సమావేశంలో నూతన మండల ప్రధాన్ సమాజ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడిగా ఉయిక గాగూరు, అధ్యక్షుడిగా కోవా రాజేందర్ బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యక్షులుగా సిడం దత్తు, పుర్క గోపాల్ ను నియమించారు. ప్రధాన కార్యదర్శిగా అవినాష్, సంయుక్త కార్యదర్శులుగా ఉయిక కృష్ణమూర్తి, పుసం సత్యనారాయణ ను ఎన్నుకున్నారు. ప్రచార కార్యదర్శిగా వెట్టి కోసేరావ్, సలహాదారులుగా పుర్క బాలాజీ, సహాయక సభ్యులుగా సిడం రాజు, కుడ్మెత రవి ఎంపికయ్యారు. మహిళా విభాగంలో అధ్యక్షురాలిగా కుమరం గోదావరి, ఉపాధ్యక్షురాలిగా వరలక్ష్మి ను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్టు కమిటీ వెల్లడించింది.



## ఇంధన్ పల్లి అడవుల్లో పులి దాడి లో ఆవు మృతి

**జన్నారం, నవంబర్ 26, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం అటవీ డివిజన ఇంధనపల్లి రేంజ్ లో పెద్దపులి దాడి చేయడంతో ఆవు మృతి చెందింది. ఈ విషయం జన్నారం మండలంలో చర్చనీయాంశమైంది. ఆవు మృతి చెందిన సంఘటనను బుధవారం ఇంధనపల్లి రేంజ్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ రేంజ్ సిబ్బంది సందర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అడవిలోకి అనుమతులు లేకుండా ఎవరూ వెళ్లవద్దని, పెద్దపులి ఎక్కడ తిరుగుతుందో అర్థం కాని పరిస్థితి ఉందని, పశువుల కాపరులు అడవిలోకి ఎట్టి పరిస్థితుల్లో వెళ్ళవద్దని అన్నారు.



## సర్పంచ్ ఎన్నికల నిర్వహణపై పోలీసు అధికారులకు పలు సూచనలు చేసిన ఎస్పీ.

**కాగజ్నగర్,నవంబర్ 26, సూర్య మేజర్ న్యూస్ :**

గ్రామపంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసిన కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితిక పంత్.గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిర్వహణా ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ నితికా పంత్ జిల్లా పోలీస్ కార్యాలయం నుండి జిల్లా పోలీస్ అధికారులు, ఎస్ హెచ్ ఓ లతో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని, ఎన్నికల భద్రత, శాంతి భద్రతా చర్యలు, పర్యవేక్షణకు సంబంధించిన సూచనలు, సలహాలు ఎస్పీ అధికారులకు తెలియజేశారు.ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది అప్రమత్తతతో విధులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని, ఎన్నికలలో ఓటర్లను ప్రభావితం చేయడానికి అక్రమంగా డబ్బు, మద్యం లేదా ఇతర పదార్థాలు రాకుండా




చెక్‌పోస్టుల వద్ద ఇతర శాఖల సమన్వయంతో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.విజిబుల్ పోలిసింగ్, నాకబందీలు, ఆకస్మిక తనిఖీలు నిరంతరం జరగాలని తెలిపారు. ఎస్ హెచ్ ఓలు, వీపీవోలు ప్రతి గ్రామాన్ని సందర్శించి పోలింగ్ కేంద్రాలను పరిశీలించడంతో పాటు గ్రామాల్లో పెట్రోలింగ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. సమస్యత్మక ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాలని అన్నారు.సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు, ఇతరుల భావోద్వేగాలను దెబ్బతీసే విధమైన చర్యలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఎస్పీ గారు పేర్కొన్నారు. అలాగే లాడ్జీలు, గెస్ట్ హౌసులు, కమ్యూనిటీ హాలులు, ఫంక్షన్ హాలుల్లో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ, అనుమానితుల కదలికలను వర్యవేక్షించాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన అంశాల్లో, రాజకీయ కార్యకలాపాల్లో పోలీస్ సిబ్బంది ఎలాంటి ప్రమేయం ఉండకూడదని హెచ్చరించారు. విధుల్లో నిర్లక్ష్యం లేదా నిబంధనల ఉల్లంఘన చోటుచేసుకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.గత ఎన్నికల్లో వివాదాస్పద కేసుల్లో, అలాగే ఇతర కేసుల్లో నమోదైన రౌడీషీటర్లను బైండోవర్ చేసి వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. రేపటి నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ ప్రక్రియ సందర్భంగా నామినేషన్ కేంద్రాల వద్ద పకడ్బందీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ తో పాటు ఏఎస్పీ చిత్తరంజన్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, డీసీఆర్‌బీ ఇన్స్పెక్టర్ శ్రీధర్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ రవీందర్ మరియు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తితోనే ఆత్మనిర్భర్ భారత్ దిశగా భారత్ దేశం

## -రఘునాథ్ వెరబెల్లి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు

**మంచిర్యాల టౌన్, నవంబర్ 26,సూర్య మేజర్ న్యూస్:**

దేశ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా బుధవారం బిజెపి జిల్లా కార్యాలయంలో రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ మిగతా దేశాల రాజ్యాంగాల కంటే భారత దేశ రాజ్యాంగం చాలా గొప్పది అన్నారు. భారతదేశ రాజ్యాంగానికి మహోన్నతమైన ప్రాముఖ్యత ఉందని, కుల మతాలకు అతీతంగా పేద ,బడుగు బలహీన వర్గాలు అన్నిటికి సమాన హక్కులను కల్పించిందన్నారు. రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాబోయే రోజుల్లో అగ్రగామి దేశంగా ఎదగడమే లక్ష్యంగా ఉండాలన్నారు. దేశ ప్రజలు రాజ్యాంగానికి ఉన్న ప్రాముఖ్యతను విలువను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం స్ఫూర్తితో దేశాన్ని 2047 సంవత్సరానికల్లా ప్రపంచంలోనే నంబర్ వన్ గా నిలిచేలా ఆత్మనిర్భర్ భారత్ కోసం కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో దుర్గం అశోక్, పట్టి వెంకట కృష్ణ, ఎనగందుల కృష్ణ మూర్తి, పానుగంటి మధు, వైద్య శ్రీధర్, అమిరిశెట్టి రాజ్



కుమార్, రంగ శ్రీశైలం, మిట్టపల్లి జయరామ రావు, బెల్లంకొండ మురళి, కుర్రె చక్రవర్తి, బింగి సత్యనారాయణ, పవన్,తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం

**ఖానాపూర్ టౌన్ నవంబర్ 26 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారత



రాజ్యాంగ దినోత్సవం ను ఘనంగా నిర్వహించినారు. ప్రిన్సిపాల్ ఆనందం భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి క్యాతం సంతోష్ రెడ్డి విద్యార్థుల చేత రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేయించినారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సుభాష్, బాబు, జాకబ్ తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ఆసిఫాబాద్ సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 26:**

జిల్లా కేంద్రంలోని నియోజకవర్గ ఎమ్మెల్యే కోవలక్ష్మి నివాసంలో బుధవారం రోజున సీఎంఆర్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొంత మేలు చేస్తుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని హాస్పిటల్ భారాన్ని కొంచెం తగ్గించుకోవడానికి ఇది ఉపయోగపడుతున్నారు. ఈకార్యక్రమంలో నాయకులు అలిబిన్ హైమద్, నిసార్ తదితులున్నారు.

## అందరూ ఎన్నికల నియమావళి పాటించాలి

### -సీఐ అజయ్ కుమార్

**ఖానాపూర్ టౌన్ నవంబర్ 26 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని బాదనకుర్తి గ్రామంలో ఎన్నికల నియమావళి పై సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా సిఐ అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని పాటించాలని అన్నారు. ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎన్నికల సమయంలో అభ్యర్థులు, వివిధ పార్టీల నాయకులు విద్వేషపూరిత ప్రసంగాలు చేయకూడదని అన్నారు. కులం,మతం, భాష పేరుమీదా విభేదాలు సృష్టించ వద్దు అన్నారు. ఎన్నికల ప్రచారానికి ప్రభుత్వ వాహనాలు, భవనాలు, ఇతర వనరులను ఉపయోగించరాదు అన్నారు. ప్రభుత్వ విజయాలను తెలిపే ప్రకటనలు చేయకూడదు అని సూచించారు. ఓటర్లను ప్రలోభ పెట్టడం, ఓటర్లను పోలింగ్ బూత్ కు తీసుకెళ్లడం నిషేధం అన్నారు. సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించేటప్పుడు పోలీస్ వారికి ముందస్తు సమాచారం ఇవ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాహుల్ గైక్వాడ్, పోలీస్ సిబ్బంది, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## నేడే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

**ఖానాపూర్ టౌన్ నవంబర్ 26 సూర్య మేజర్ న్యూస్**

సర్పంచ్ వార్డ్ మెంబర్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ గురువారం ఉదయం 10 గంటల నుండి ప్రారంభమవుతుందని ఎంపీడీవో రమాకాంత్ తెలిపినారు. మండలమును బాదనకుర్తి, సుర్జాపూర్, మస్కాపూర్, పాత ఎల్లాపూర్, బీర్ నంది, సత్తనపల్లి, రాజుర క్లస్టర్లుగా విభజించడం జరిగిందన్నారు. సర్పంచ్, వార్డు మెంబర్ కు పోటీ చేయదలచిన వారు సంబంధిత క్లస్టర్ లో నామినేషన్ దాఖలు చేయాలన్నారు. ఆర్వోలు, ఎఆర్వోలు గురువారం నుండి శనివారం వరకు నామినేషన్లను తీసుకుంటారని తెలిపినారు. ఈ కార్యక్రమంలో తహాసిల్దార్ సుజాత, ఎంపీఓ రత్నాకర్ రావు, ఆర్.ఓ, ఏ.ఆర్.ఓ లు బచ్చు వెంకటరమణ, కార్గం ప్రవీణ్, గొలుసుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## భీమన్న గుట్టను ముదిరాజులకే కేటాయించాలి

## భూ ఆక్రమణలకు గురవుతుందని జిల్లాకేంద్రంలో ముదిరాజుల ఆందోళన. - రిలే నిరాహారదీక్ష.

**నిర్మల్ ప్రతినిధి నవంబర్ 26, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని భీమన్న గుట్ట భూ ఆక్రమణలకు గురవుతుందని జిల్లాలోని ముదిరాజులు ఆర్డీవో కార్యాలయం ముందు సేవ్ భీమన్న గుట్ట అని శాంతియుత రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. బుధవారం రోజు ముదిరాజులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 2వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా ముదిరాజ్ కోర్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నిర్మల్ జిల్లా కేంద్రంలోని దివ్యనగర్ సమీపంలో గల దాదాపు 63 ఎకరాల భీమన్న గుట్ట




ప్రాంత-భూ అక్రమణలకు గురవుతుందని పేర్కొన్నారు. ఆ స్థలం కొన్ని వందల సంవత్సరాలుగా ముదిరాజుల ఆరాధ్య దైవంగా కొలుస్తున్న భీమన్న దేవుడి ప్రాంతం, పండ్ల తోటల పెంపకంతో తమ జీవనాధారంగా ఉన్న భీమన్న గుట్టప్రాంతం ఆక్రమణకు గురవుతున్నప్పటికీ. అధికారులు పట్టించుకోకపోవడంతో గుట్ట ప్రాంతాన్ని భూకబ్జా చేస్తున్నారని ఆందోళన, రిలే నిరాహార చేస్తున్నామని అన్నారు. ముదిరాజులకు కేటాయించిన భూమిని ముదిరాజులకే ఇప్పించాలని జిల్లావ్యాప్తంగా నిరసనలు చేపడుతున్నామని అన్నారు, లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని జిల్లా ముదిరాజులు అధికారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్ కమిటీ సభ్యులు, జిల్లాలోని ముదిరాజులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## క్యాతనపల్లి పురపాలక సంఘంలో కార్యాలయంలో

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం వేడుక

**రామకృష్ణాపూర్, నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని పురపాలక సంఘాలలో నిర్వహించాల్సిన రాజ్యాంగ అవతరణ దినోత్సవంను క్యాతనపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో బుధవారం ఉదయం అధికారికంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రసంగించిన మున్సిపల్ కమిషనర్ జి. రాజు మాట్లాడుతూ... భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న ఆమోదించిన రోజు కావున దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభమని, ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను పాటించడం ద్వారా



దేశ సమగ్రత, ఐక్యత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. రాజ్యాంగం అందించే హక్కులు, విధులు ప్రతి భారతీయుడి బాధ్యతగా అవగాహన చేసుకోవాలని అని అన్నారు.రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సిబ్బంది రాజ్యాంగ నిబద్ధత పట్ల ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కె. ఇంచార్జ్ మేనేజర్ %డ% రెవెన్యూ ఆఫీసర్ కె సతీష్ తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నేషనల్ కాన్స్టిట్యూషనల్ డే వేడుకలు

**మంచిర్యాల టౌన్, నవంబర్ 26,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల కార్పొరేషన్ పరిధి కాలేజీ రోడ్ లోని నారాయణ హై స్కూల్లో నేషనల్ కాన్స్టిట్యూషన్ డే వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ




కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హైకోర్టు అడ్వకేట్ మనోహర్ రావు,ప్రదీప్ చంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని విద్యార్థులు కు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ స్రవంతి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి రాజ్యాంగాన్ని కట్టుబడి వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ జిఎం గోపాల్ రెడ్డి, డీజీఎం వెంకటరమణ రెడ్డి, కరీంనగర్ జోన్ ఏజ్ ఎం చైతన్య రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, కరీంనగర్ జోనల్ అనాలసిస్ట్ రాజేందర్, వైస్ ప్రిన్సిపల్ సంధ్య, ఉపాధ్యాయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్సీని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఆత్మ చైర్మన్, డైరెక్టర్లు

**కాగజ్నగర్, నవంబర్ 26, సూర్య మేజర్ న్యూస్**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్సీ





దండే విఠల్ నివాసంలో ఆత్మ చైర్మన్ గా నియమితులైన తాళ్లపల్లి రామారావు, డైరెక్టర్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ను బుధవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆత్మ చైర్మన్ మరియు డైరెక్టర్లకు ఎమ్మెల్సీ దండే విఠల్ శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆత్మ చైర్మన్ తాళ్లపల్లి రామారావు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పజెప్పినందుకు ప్రతి రైతుకు న్యాయం చేకూరేలా ప్రజా ప్రభుత్వానికి పేరు వచ్చేలా పనిచేస్తామని,ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ డైరెక్టర్లు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**కాగజ్నగర్, నవంబర్ 26, సూర్య మేజర్ న్యూస్ :**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ సతీష్ అధ్యక్షత వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో భారత రాజ్యాంగ నిర్మాత, మహానుభావుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం రాజ్యాంగాన్ని సమగ్రంగా పరిచయం




చేస్తూ దాని విలువలు, న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి ప్రజాస్వామ్య సిద్ధాంతాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సతీష్ మాట్లాడుతూ మన దేశ చట్టాల మూలం రాజ్యాంగం. ప్రతి విద్యార్థి రాజ్యాంగ జ్ఞానం సంపాదించి, బాధ్యత గల పౌరుడిగా ఎదగాలి. రాజ్యాంగం అందించిన స్వేచ్ఛ, సమానత్వాన్ని కాపాడటం మనందరి కర్తవ్యము అని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ప్రకాష్ మాట్లాడుతూ ఎన్ఎస్-ఎస్ లక్ష్యం సేవే పరమధర్మం. రాజ్యాంగ విలువలను పాటించడం ద్వారా సమాజ నిర్మాణానికి యువత శక్తి తోడ్పడాలి అని పేర్కొన్నారు. తరువాత విద్యార్థుల చేత రాజ్యాంగ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. రాజ్యాంగ ప్రవేశిక పఠనం చేసి ప్రజాస్వామ్య విలువలను కాపాడే నిబద్ధత వ్యక్తం చేశారు. కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన అధ్యాపకులు కు ప్రిన్సిపాల్ ధన్యవాదాలు తెలిపారు. చివరగా జాతీయ గీతంతో కార్యక్రమాన్ని ముగించారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ని అమలు చేయాలి

**నస్పూర్, నవంబర్ 26, సూర్య మేజర్ న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టిన అంశాలు అమలు చేయడం లో, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి ని, నిరసిస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి



ఆధ్వర్యంలో, బుధవారం నస్పూర్ సిసిసి కార్నర్ లోని, అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి, నిరసన వ్యక్తం చేసినారు. అధికారం చేపట్టి 2 సంవత్సరాల కాలం అవుతున్న ఏ ఒక్క డిమాండ్ పరిష్కరించిన పాపాన పోలేదు. ఇప్పటికైనా ఎన్నికల మేనిఫెస్టో ని అమలు చేయాలని డిమాండ్ చేస్తునాం అని, లేని పక్షం లో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖపురి భీంసేన్, వేముల కిరణ్, అంకం సతీష్, చంద్రగిరి, చంద్రమౌళి చెలిమల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

### రాజ్యాంగ పరిరక్షణ కోసం

## ప్రతి ఒక్కరు కృషి చేయాలీ

### -ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవం-బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్

**దస్తురాబాద్, నవంబర్ 26 (సూర్య మేజర్ న్యూస్):**

మండల కేంద్రంలో 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి



అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘ మండలాధ్యక్షుడు మునేసుల శైలెందర్ మాట్లాడుతూ దశాబ్దాల తరబడి దేశ ప్రజలు కుల వివక్ష, అంటరానితనం, అణిచివేతతో హక్కులు లేక మగ్గిపోతున్న ప్రజలకు భారత రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించిన మహనీయుడని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని అన్నారు, ఆయన రాసిన రాజ్యాంగం వల్ల దేశంలో, రాష్ట్రంలో పరిపాలన కొనసాగిస్తు స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వంతో జీవిస్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశ రాజ్యాంగాన్ని 100% అమలు చేసి ప్రజల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం అమలుకు వచ్చి 76 సంవత్సరాలు దాటిన బడుగు బలహీన వర్గాల ప్రజలపై దాడులు దౌర్జన్యాలు, మహిళపై ఆగయిత్యాలు జరగడానికి దేశ పాలకుల నిర్లక్ష్య ధోరణినే కారణమని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శైలేందర్, జిల్లా నాయకులు ఆర్ల రమేష్, ఉపాధ్యక్షులు అంతయ్య,మాజీ అధ్యక్షులు నరసయ్య, మారంపల్లి రవి,మాజి సర్పంచ్ దుర్గం శంకర్, మాజీ సర్పంచ్ రాజెశం,దస్తురాబాద్ అంబేద్కర్ సంఘం గ్రామ అధ్యక్షులు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**లక్షెట్టిపేట, నవంబర్ 26, సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని అన్ని గ్రామాలలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు పూర్తి చేసామని ఎంపీడీవో సరోజన తెలిపారు. మండలంలో మొత్తం 18 గ్రామ పంచాయతీలు, 160 వార్డు స్థానాలు ఉన్నాయన్నారు. మొత్తం 6 సెక్టార్లను ఏర్పాటు చేసి 6 చొప్పున ఆర్వోలు, ఏఆర్వోలను నియమించామన్నారు. ఎన్నికల్లో పోటీ చేసేవారు గురువారం నుంచి నామినేషన్ దాఖలు చేయాలని సూచించారు.



### చిన్నారికి పునర్జన్మనిచ్చిన

## మాత పిల్లల అస్పత్రి డాక్టర్ శ్రీశైలం

**మంచిర్యాల,నవంబర్ 26,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల పట్టణంలోని మాత పిల్లల అస్పత్రి డాక్టర్ శ్రీశైలం తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారిని కాపాడి, పునర్జన్మనిచ్చారు. తల్లితండ్రులు తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా, చెన్నూర్ మండలం, వడ్డు సోమ్మనపెల్లి కి చెందిన 3 సంవత్సరాల మా కూతురు రిత్విక కు కొన్ని రోజుల గా జ్వరం వచ్చి, అకస్మాత్తుగా స్పృహ తప్పింది. వెంటనే మేము చెన్నూరు లో ఉన్న హాస్పిటల్ కి తీసుకెళ్లిగా, అక్కడ డాక్టర్ పాపని చూసి, కండిషన్ సీరియస్‌గా ఉంది అన్నారు. పాపకి హార్ట్ బిట్ తక్కువ ఉంది, పల్స్ కూడా తక్కువగా ఉంది అన్నారు. వెంటనే పాపని మంచిర్యాలకి తీసుకొని వెళ్ళమని చెప్పారు. మంచిర్యాల లో కొన్ని హాస్పిటల్స్ కు వెళ్ళాము, కానీ మా



పాప కండిషన్ సీరియస్ గా ఉండడం తో ఎవరు అడ్మిట్ చేసుకోమన్నారు. మాకు తెలిసిన వాళ్ళు మాత పిల్లల హాస్పిటల్ గురించి చెప్పారు. వెంటనే మాత పిల్లల హాస్పిటల్ కి వెళ్లగానే, డాక్టర్ శ్రీశైలం పాప కండిషన్ సీరియస్ గా ఉంది, మీరు రిస్క్ ఓప్పుకుంటేనే అడ్మిట్ చేసుకొని, ట్రీట్మెంట్ స్టార్ట్ చేస్తామన్నారు. మేము అంగీకరించము. పాపని అడ్మిట్ చేసుకొని డాక్టర్ శ్రీశైలం పాపకి పల్స్ తక్కువగా ఉంది అని చాలా సార్లు ఫీట్స్ వస్తున్నాయని, వెంటిలేటర్ మీద ఉంచి ట్రీట్మెంట్ చేయాలని చెప్పారు.పాపని 12/11/2025 తేదీన అడ్మిట్ చేసారు. ఫీట్స్ కంటిన్యూ గా రావడం వలన మా పాప పది రోజుల కోమాలో ఉంది అన్నారు. వెంటిలేటర్ మీద 2 రోజులు, ఆక్సిజన్ మీద ఆరు రోజులు ఉంది.ఫీట్స్ కూడా 22 సార్లు వచ్చాయి. నాలుగు ఐదు రకాల ఫీడ్స్ ఇంజెక్షన్స్ ఇచ్చారు. ఇప్పుడు మా పాప 15 రోజుల తర్వాత కోలుకొని, చక్కగా ఆడుకుంటుంది ,తింటుంది అన్నారు. బుధవారం డాక్టర్ మా పాపని డిశ్చార్జ్ చేశారు. మేము చాలా పేదవాళ్లమని డాక్టర్ శ్రీశైలం మాకు బెడ్ బిల్ కూడా తీసుకోలేదు అన్నారు. సుమారు 93,700 / రూపాయలు బిల్లు తీసుకోలేదు అని తెలిపారు. మా పాప కి పునర్జన్మ ఇచ్చిన డాక్టర్ శ్రీశైలం కి, హాస్పిటల్ సిబ్బందికి మేము ఎప్పుడు రుణపడి ఉంటాము అన్నారు.

## ఘనంగా 76 వ సవిధాన్ దివాస్ వేడుకలు

**మంచిర్యాల,నవంబర్ 26,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బాయ్స్ హై స్కూల్ లో రాజ్యాంగ దినోత్సవ వేడుకల సందర్భంగా బుధవారం సమతా సైనిక్ దళ్, ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల,వేసి క్యాండిల్ వెలిగించి, నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ దుర్గం రాంమ్మూర్తి మాట్లాడుతూ 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ ఆమోదించింది అన్నారు.అందుకే ప్రతీ సంవత్సరం నవంబర్ 26న సంవిధాన్ దివస్ గా జరుపుకుంటారు అన్నారు. భారత రాజ్యాంగం 1950 జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చింది కానీ, ఆమోదించబడిన రోజు నవంబర్ 26 అన్నారు.అందుకే ఈ రోజు ప్రత్యేకమైనది అన్నారు.ప్రపంచంలో అత్యంత పెద్ద లిఖిత రాజ్యాంగం అన్నారు. మనం ఈ భారత దేశంలో ఇంత స్వేచ్ఛగా




బ్రతుకుతున్నమంటే దానికి కారణం భారత రాజ్యాంగం అన్నారు. మన భారతదేశానికి సుప్రీం భారత రాజ్యాంగం అన్నారు. మనకు స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావం, అంతేకాకుండా స్వేచ్ఛగా బ్రతకడానికి ఎన్నో హక్కులు కల్పించింది అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తన ప్రాణాన్ని పనంగా పెట్టి 2 సంవత్సరాల 11 నెలల 18 రాజ్యాంగని రోజులు రాశారు అన్నారు. అందరికీ హక్కులు ఉండాలని, అందరూ సోదర భావంతో మెలగాలని, హెచ్చు తగులు లేని సమాజం నిర్మాణం కావాలని డా బాబాసాహెబ్ అంబేద్కర్ కొరరన్నారు. మహనీయుల స్ఫూర్తితో మీరంతా గొప్పగా చదువుకుని, చదువుకున్న స్కూలుకు, మిమల్ని కన్నా తల్లిదండ్రులకు, మీకు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అందరికీ 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సిద్ధార్థ ఫౌండేషన్ చైర్మన్ దుర్గం సిద్ధార్థ రాంమ్మూర్తి, ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు గుడిసెల దశరథం, నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిడి గోపాల్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారు

### -యాదగిరి సత్తయ్య అధ్యక్షులు

### -నూతన కార్మిక చట్టాలు, 40 కోట్ల కార్మికులకు ఆదర్శవంతమైన, చారిత్రాత్మకమైన చట్టాలు-రాజకీయ ప్రేరేపిత సంఘాలు రాజకీయ ప్రయోజనాల కోసమే

**శ్రీరాంపూర్, సూర్య మేజర్ న్యూస్**

నస్పూర్ లోని ప్రెస్ క్లబ్ లో పత్రికా విలేకరుల సమావేశంలో బుధవారం యాదగిరి సత్తయ్య అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ... భారత ప్రభుత్వం 49 కార్మిక చట్టాలను 4 కార్మిక చట్టాలుగా సవరించడం కార్మిక హక్కుల పరిరక్షణ, సంస్థల సంరక్షణ, పరిశ్రమల ప్రగతి, దేశ అభివృద్ధి, నిర్మాణాత్మకమైన పారదర్శకత కలిగిన ఆదర్శవంతమైన చారిత్రాత్మకమైన చట్టాలను సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ స్వాగతిస్తున్నాదని తెలిపినారు. పాత చట్టాలను మార్పు చేసిన చట్టాలను పూర్తిగా ఆధునిక, పారదర్శక, ఏకీకృత, కార్మిక-కేంద్ర వ్యవస్థను తీసుకువస్తున్నాయని తెలిపినారు. 14 జాతీయ కార్మిక సంస్థల వేదిక అయిన కనెక్ట్ ఈ సంస్కరణలను వికసిత భారత్ 2047 లక్ష్యానికి దారితీసే చారిత్రాత్మక అడుగుగా అభివర్ణిస్తోందని వివరించారు. అసంఘటిత, వలస, గిగ్, ప్లాట్‌ఫారమ్, అనధికార రంగాల దాదాపు 40 కోట్ల




మంది కార్మికులు తొలిసారిగా చట్టబద్ధమైన సామాజిక భద్రత వ్యవస్థలోకి రావడం ఈ కోడ్ల అత్యంత కీలకమైన ప్రయోజనమని చెప్పారు. ఈ ఎస్ ఐ సి తరహా ఆరోగ్య సేవలు, పింఛన్-లింక్డ్ ప్రయోజనాలు, ప్రసూతి రక్షణ, వికలాంగుల సహాయం, సంక్షేమ పథకాల పోర్టబిలిటీ వంటి సేవలు ఇప్పుడు అందుబాటులోకి రానున్నాయి. ప్రతి కార్మికుడికి ఫార్మల్ అపాయింట్మెంట్ లెటర్ తప్పనిసరి కావడం, అలాగే జాతీయ కనీస వేతనం కంటే తక్కువ వేతనం దేశంలో ఎక్కడ అమలు చేయకూడదనే నిబంధన వల్ల అనౌపచారిక ఒప్పందాలు,అన్యాయ కత్తిరింపులు, సేవా రికార్డు లేమి వంటి దోపిడీలు తగ్గిపోతాయని తెలిపారు. డిజిటల్ వేతన వ్యవస్థలు పారదర్శకత, బాధ్యతను పెంచుతాయని చెప్పారు. కార్మిక భద్రత, వ్యావసాయిక ఆరోగ్యం, భద్రత కమిటీలు, సాంకేతికత ఆధారిత తనిఖీలు, మహిళల కార్మికుల భద్రత వంటి అంశాలపై కోడ్లు తీసుకొచ్చిన మెరుగుదలలు అంతర్జాతీయ ప్రమాణాలకు తగినవని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, యాజమాన్య సంస్థలు, కార్మిక సంఘాలు, నిపుణులతో జరిగిన విస్తృత సంప్రదింపుల ఫలితమని,కొన్ని రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేసే కార్మిక సంఘాలు కార్మికుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని తెలిపినారు. ఈ పత్రికా సమావేశంలో శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు నాతాడి శ్రీధర్ రెడ్డి, ఏరియా కార్యదర్శి రాగం రాజేందర్, బొఇన మల్లేష్, జల్లా తిరుపతి, రాజారాం కిరణ్, దుంపల శ్రీదర్, రామకృష్ణ, కొమ్మ బాపు, మిట్టపల్లి మొగిలి, కాంపెల్లి తిరుపతి, శేఖర్ యాదవ్, నీరటి సురేష్, గొల్ల మహేందర్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఓసీ ప్రాజెక్ట్ ప్రారంభమయితే

## స్థానికులకు ఉపాధి అవకాశం

### -మందమర్రి ఏరియా జిఎం రాధాకృష్ణ

**రామకృష్ణాపూర్, నవంబర్ 26, సూర్య మేజర్ న్యూస్**

ఓసీ ఏర్పాటుతో స్థానిక నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కలుగుతుందని మందమర్రి ఏరియా జిఎం రాధాకృష్ణ తెలిపారు. స్థానిక ప్రాజెక్ట్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. డిసెంబర్ 3 వ తేదీన రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ కు 2 వ ఫేజ్ ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ ఉందని అన్నారు. గతంలో కార్మికులతో కళకళలాడిన రామకృష్ణాపూర్ ప్రస్తుతం బొగ్గు గనులు లేక వెలవెలబోతున్న తరుణంలో ఫేజ్ - 2 ప్రాజెక్ట్ తో కొత్త శోభ సంతరించుకోనుందన్నారు. ఈ ప్రాంతంలో జి11 గ్రేడ్ బొగ్గు నిక్షేపాలు ఉండగా 1209 హెక్టార్ల భూమి అవసరం కాగా అటవీ ఆశాఖ నుండి 611 హెక్టార్ల భూ అనుమతులు పొందామని, అలాగే సింగరేణిలో మిగతా భూమి ఉందని తెలిపారు. ప్రాజెక్ట్ ప్రారంభమయితే స్థానికులకు ఉపాధి అవకాశంతో పాటు పరోక్షంగా వేల మందికి జీవనోపాధి కలుగుతుందన్నారు. డిసెంబర్ 3న నిర్వహించే పబ్లిక్ హియరింగ్ కు స్థానిక ప్రజానీకం సహకరించాలని కోరారు. ఓసీ ఏర్పాటుతో ఎలాంటి ప్రభావం ఉండకుండా ఆర్కే -4 గడ్డ ప్రాంత వాసులకు అన్ని వసతులు, సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్ట్ కు 18 సంవత్సరాల కాలపరిమితి ఉందని కాగా కాంట్రాక్ట్ ప్రతిపాదికన స్థానికులకే ఉద్యోగ అవకాశం కల్పించడం జరుతుందని మరోసారి చెప్పారు. ఈ సమావేశంలో ఎస్వోటుజిఎం జివల్. ప్రసాద్, డీజీఎం పర్సనల్ అశోక్, పీఎం. శ్యామ్ సుందర్, సీనియర్ పీఓ సత్యనారాయణ, సెక్యూరిటీ అధికారి రవికుమార్, ఓసీ మేనేజర్ పంకజ్ సింహా పాల్గొన్నారు.

